

వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి పువ్వాడ




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 11 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 11


# నాలుగు దిక్కులా అభివృద్ధి

**–మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**
**– ఖమ్మం నగరంలో విస్తృత పర్యటన**
**– పిఆర్‌టియు భవనం ప్రారంభం**



**ఖమ్మం, సెప్టెంబర్ 10(మనం బ్యూరో) :** ఖమ్మం నగరంలోని ప్రతి గల్లీలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు, వసతులు, సౌకర్యాలు కల్పించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వదే అని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం రఘునాథపాలెం రోడ్ లో గల ప్రగతి ప్రైడ్ నందు చావా రాము అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. నేడు ఖమ్మం అనేక మున్సిపాలిటీ లకు ఆదర్శంగా నిలిచింది. మన ఖమ్మంలో జరిగి అభివృద్ధిని చుసి ఇతర మున్సిపాలిటీ లు అనుకరిస్తూన్నాయి .మన ఖమ్మం లో జరిగిన పనులను అసెంబ్లీ లో మంత్రి కేటిఆర్ పోటోలను చూపిస్తూ మెచ్చుకుంటున్నారు. ఖమ్మం నగరం ఏ పరిస్థితి నుండి నేడు ఏ స్థాయికి చేరుకుంది అనేది మన కళ్ళ ముందే ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చినన్ని నిధులు ఖమ్మం జిల్లా చరిత్రలో ఎప్పుడూ రాలేదు.. ముఖ్యమంత్రి కేసీఅర్, మంత్రి కేటిఆర్ సహకారం వల్లే ఇది సాధ్యమైంది. ఇదే అభివృద్ది కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ను మళ్ళీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఖమ్మం నగర ప్రజల సమస్యలు నా సమస్యలుగా భావించానని, అందుకే గొంగళి పురుగులా ఉన్న ఖమ్మం ను సీతాకొకచిలుకలా మార్చానన్నారు. ప్రజలకు కావాల్సిన ప్రధమ వసతి తాగునీరు.. అది నేడు ప్రతి ఇంటికి అందించా. ఒక్క ఇంటిని కూడా వదలకుండా ప్రతి ఇంటికి తాగునీరు నల్లలు ఎర్పాటు చేసి అందిస్తున్నాం. నగరం నలు దిక్కులాఅభివృద్ది జరిగింది. అది కేవలం ఖమ్మంకు మంత్రి పదవి రావడం వల్లే సాధ్యమైందన్నారు. 75 ఏళ్లలో ఏ ప్రభుత్వం కూడా ఖమ్మం కు మంత్రి పదవి ఇవ్వలేదు. అది కేసీఅర్ వల్లే అయింది. వారికి ధన్యవాదాలు. ఖమ్మంను ఉన్నత స్థాయిలో చూడాలని ఉంది. ఇప్పటికే ఆశించిన దాని కంటే ఎక్కువే అభివృద్ది చేసుకున్నాం.. నా ఆలోచనలో చేయాల్సినవి మరెన్నో ఆవిష్కరణలు ఉన్నాయి. వాటన్నిటిని సాధిస్తాం.. అది నా బాధ్యత, కర్తవ్యం అన్రాఉ. ఖమ్మం నగరం నా ఇల్లు.. ప్రజలు నా కుటుంబమన్నారు. కార్యక్రమంలో విత్తనాభివృద్ది సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా ఛైర్మన్ విజయ్ కువూర్, మండేపుడి జగదీష్, మద్దినేని వెంకటరమణ, గరికపాటి వేంకటేశ్వర రావు(జివిఆర్), కాటా సత్యనారాయణ బాబ్జీ, వల్లభనేని రమారావు, నెల్లూరి చంద్రయ్యా, డాక్టర్ కన్నేకంటి శివరామ కృష్ణ, డాక్టర్ నాగేశ్వర రావు, చుంచు గోపి తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు వరద బాధితులకు మంత్రి ఆసరా

**అర్హులైన 1,718 మంది కుటుంబాలకు**
**రూ.1.50 కోట్ల విలువైన నగదు చెక్కులు పంపిణీ**

**ఖమ్మం, సెప్టెంబర్ 10(మనం బ్యూరో) :** మున్నేరు వరద బాధిత కుటుంబాలను రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్ని విధాలుగా ఆదుకున్నారు. ఖమ్మంలోని నయా బజార్ ప్రభుత్వ పాఠశాల అవరణంలో ఎర్పాటు చేసిన సభలో బాధితులకు రూ.1.50 కోట్ల విలువైన నగదు చెక్కులను అర్హులైన 1,718 మంది కుటుంబాలకు స్వయంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ వరద వచ్చినప్పుడు అజయ్ అన్న మీ ఇంటికి వచ్చిండు.. మిమ్మల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని చెప్పిన విధంగా మీకు అండగా నిలబడిన. వరద వచ్చిపోయిన తెల్లారే మీ ఇళ్ల పరిసరాల్లో మున్సిపల్ కార్పొరేషన్ సహకారం తో శుభ్రం చేసిన.. అసలు వరద వచ్చిందా లేదా అన్న విధంగా శుభ్రం చేశాం.. ఐటిసి వారి సహకారంతో రూ.కోటి తో స్టీల్ సమన్లు ఇచ్చినం. గృహ అవసరాల కోసం వస్తువులు పంపిణి చేసినం. నా విజ్ఞప్తి మేరకు ఎంపి బండి పార్థసారథి రెడ్డి రూ.కోటి, నా కోడలు అపర్ణ తాత కంపెనీ నుండి రూ.50 లక్షలు మొత్తం రూ.1.50 కోట్లు కలెక్టర్ అకౌంట్ కు బదలయించి నేడు పంపిణి చేస్తున్నామని అన్నారు. అడిగిన వెంటనే స్పందించిన బండి పార్థసారథి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మున్నేరు వరదలో పర్యటించిన క్రమంలో టీవీ లలో చూసిన నా కోడలు చలించి తన తాత కంపెనీ నుండి రూ.50 లక్షలు ఇవ్వడం చాలా సంతోషంగా 9లో..



## కాంగ్రెస్‌తో పొత్తుకు సూత్రప్రాయ అంగీకారం

-మోడీకి ఇండియా పోబియా
-మణిపూర్ మంటల వెనుక అమిత్‌షా
- హత్యకేసులో జగన్, లిక్కర్ కేసులో కేసీఆర్ లొంగిపోయారు
- చంద్రబాబు పట్ల డెకాయిట్స్‌లా వ్యవహరిస్తున్న సిఐడి
- మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

3 లో

## వరాలిచ్చేందుకే తెలంగాణకు సోనియమ్మ రాక!

- 17న పది లక్షల మందితో సభ విజయవంతానికి ఏర్పాట్లు



- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులందరూ తరలిరండి
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి
- పాలేరు, మధిర, ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో పర్యటన

వివరాలు 4లో..

## ముగిసిన ముత్యాలమ్మ ఉత్సవాలు



**పాల్వంచ, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** పాల్వంచ పట్టణ పరిధిలోని గాంధీనగర్ 5వ వార్డులో 1951వ సంవత్సరంలో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో నెలరోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆఖరి ఆదివారం శ్రావణమాస ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాలు శ్రావణమాసం మొదటి వారం గణపతి పూజ, అమ్మవారి కలశ పూజతో ప్రారంభమై ఆఖరి ఆదివారం ప్రతి ఇంటి నుండి బియ్యం, పప్పు, బెల్లం, పసుపు, కుంకుమ,సేకరించి ఒక కొత్త మట్టి కుండలో వండి ఉన్మది బోనం తయారు చేసి అమ్మవారిని ఆవాహన చేస్తారు. ఆ బోనాన్ని అమ్మవారికి సమర్పించటం ముఖ్య ఘట్టం. ఇలా చేస్తే లోక కళ్యాణార్థం సకల సౌభాగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు,పాడిపంటలు,పిల్లాపాపలు,ధనధాన్యాలు,కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమములో పూజారి:గడ్డం.భాస్కరదాస్,ఆలయ ధర్మకర్త:గంగాపురి.నాగేశ్వరరావు,కె.లక్ష్మి,ఇ.ఉప్పలమ్మ,కె.యేసుమణి,వి.సుగుణమ్మ,ఎ.భారతమ్మ,పి.రాంబాయమ్మ,కె.వెంకటేశ్వర్లు,వి.వీరన్న,కె.రాజు తధితరులు పాలుగొన్నారు.

## పండుగ సెలవులకు వేరే ప్రాంతాలకు వెళ్లే వారు సమాచారమివ్వాలి : ఎస్ఐ



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్ పరిధిలో నివసించే పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు 6300532801 నంబరుకు వాట్సాప్ ద్వారా వారి పూర్తి వివరాలు, గూగుల్ లొకేషన్, అలాగే ఏ రోజు నుండి ఏ రోజు వరకు ఇంటిని వదిలి బయటకు వెళ్తున్నారు వంటి వివరాలను పంపించడం ద్వారా ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసు బీట్ పెట్రోలింగ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు. దొంగతనాలను అరికట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినటుల తెలిపారు. పండుగ సెలవులకు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## చాకలి ఐలమ్మకు ఎంపిపి నివాళి



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 10 ( మనం న్యూస్ ):** అశ్వారావుపేట గ్రామంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వైస్ ఎంపీపీ చిట్టూరి.ఫణీంద్ర, సూపర్డెంట్ ప్రసాద్,కార్యాలయ సిబ్బంది చారి, పాష పాల్గొన్నారు.

## పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలుచాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని మండల కేంద్రంలో ఆదివారం రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘ అధ్యక్షుడు బూరుగడ్డ రాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరు చేసిన వీర వనిత చాకల ఐలమ్మ అన్నారు. భూమి, భుక్తి ,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయిధ పోరాటంలో దోరలు ,దేశ్మకులు, రజాకార్ల దురాగతాలను ఎదిరించి పోరాడిన వీర వనిత ఐలమ్మ అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు బూరుగడ్డ రాజు, బూరుగడ్డ వెంకటేశ్వర్లు, బూరుగడ్డ ముత్యం, బూరుగడ్డ నాగేశ్వరరావు, బూరుగడ్డ సాంబయ్య, బూరుగడ్డ కృష్ణ ,గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దొడ్డ డేనియల్ నియామకం



**ఇల్లందు, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** ఇల్లందు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా దొడ్డ డేనియల్ రెండో సారి నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు డేనియల్‌ను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని నాయకులు ఈశ్వర్ గౌడ్, ఐఎన్టీయూసీ నాయకులు మహబూబ్, వెంకట్ నారాయణ,. చెంచమ్మ, పట్టణ ఉపాధ్యక్షులు సైద మియా, మున్నా, మహేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు గాలిపల్లి స్వరూప, పట్టణ ఉపాధ్యక్షులు ఐజాక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందకిషోర్, సైదులు అన్న, కూడా బాబు రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దల్ సింగ్ నాయక్, లింగంపల్లి శ్రీనివాస్, ఎండి మసూద్, వాంకుడోత్ నాగరాజు, కంచర్ల శ్రీనివాస్, ఇంకా తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నాకు కల్పించినటువంటి మొట్టమొదటిగా జిల్లా అధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శాసనసభ్యులు పోదాం వీరయ్య కి, అదేవిధంగా మల్లు బట్టి విక్రమార్క కి, ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి రావడానికి కృషి చేసినటువంటి మాజీ ఎంపీ ప్రస్తుత ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శీనన్న కి, పెద్దలు రాంరెడ్డి గోపాల్ రెడ్డి కి, చీమల వెంకటేశ్వర్లు కి, కోరం కనకయ్య కి, ఎండి జలీల్ కి నాకు సహకరించినటువంటి నా కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించడానికి నా శక్తి వంచన మించి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులి సైదులు, చిన్న శీను, దల్ సింగ్ శ్రీను, పాల్గొన్నారు.



## ఆటోమొబైల్స్ షాపును ప్రారంభించిన తాటి

**దమ్మపేట, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** దమ్మపేట మండలం మందలపల్లి సెంటర్ లో పానుగంటి ప్రసాద్ కుమారుడు యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ పానుగంటి లోకేష్ నూతన ఆటోమొబైల్స్ షాపును మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మురహరి రాంబాబు , తదితరులు పాల్గొన్నారు...

## నేడు ఇల్లందులో బిఆర్ఎస్ ర్యాలీ పాల్గొననున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఇల్లందు, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌ను గెలుపును కాంక్షిస్తూ సోమవారం ఇల్లందు పట్టణంలో భారీ మోటార్ సైకిల్ కార్ ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హాజరు కానున్నారు. ఇల్లందు పట్టణంలో పార్టీ శ్రేణులతో 2000 బైకులు 200 కార్లతో భారీ ర్యాలీ కోసం ఎంపీ వద్ది రాజు రవిచంద్ర పర్సనల్ అసిస్టెంట్ ఇస్మాయిల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, బి ఆర్ ఎస్ ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, 11వ వార్డ్ కౌన్సిలర్ జెకె శ్రీను , బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు జిల్లా యువజన సోషల్ మీడియా నాయకులు ఎంటెక్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు



**దమ్మపేట, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** దమ్మపేట మండలంలో ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీ ఓ .రామారావు పర్యవేక్షణ లో ముమ్మరంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. దోమలు వృద్ధి చెందకుండా గ్రామాల్లో ఫాగింగ్, త్రాగునీరు లో క్లోరినేషన్ చేయిస్తున్నారు. ఈవిషయం లో ఎటువంటి నిర్లక్ష్యం కనిపించిన సంబంధిత పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు తెలిపారు.



## ముమ్మరంగా గడపగడపకూ బిఆర్ఎస్

**కరకగూడెం సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** ఎంఎల్ఏ రేగా కాంతారావు ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రభుత్వం 9 ఏండ్ల పాలనలో అందిస్తున్న పథకలను అభివృద్ధి ని గడప గడపకు బిఆర్ఎస్ అనే నినాదం ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. చొప్పల గ్రామపంచాయతీ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ. ప్రభుత్వం అందిస్తున్న పథకలను వివరిస్తున్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు అకర్షితులై బిఎస్పి మండల నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీటీసీ కొమరం మునిద్ర సురేష్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ చోప్పాల సర్పంచ్ జవ్వాజి రాధా సమ్మయ్య రఘునాధపాలెం సర్పంచ్ పోలేబోయిన నరసింహారావు ఉప సర్పంచ్ బోడ ప్రశాంత్ చప్పిడి వెంకటేశ్వర్లు కొండగొర్ల కోటేశ్వరరావు గోగు వెంకటేశ్వర్లు బోడ నాగేశ్వరావు కొండగర్ల నరసింహారావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ రమటెంకి పూర్ణచేంద్రశేఖర్ సాధన పల్లి లష్మినారాయణ శ్రీను ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కౌన్సిలర్ బిఆర్ఎస్ లో చేరిక

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్ తంగెళ్ళ లక్ష్మణ్ ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం కొత్తగూడెం మున్సిపల్ పర్యటనకు వచ్చిన ఎంఎల్ఏ వనమా సమక్షంలో కొత్తగూడెం మున్సిపాలిటీలో వున్న ఏకైక కాంగ్రెస్ కౌన్సిలర్ తంగెళ్ల లక్షణ్, ముస్లీం మైనారిటీ నాయకులు అహ్మద్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సిఎం కెసిఆర్ కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు లక్ష్మణ్ తెలిపారు. తంగెళ్ల లక్ష్మణ్ కు భవిష్యత్తులో తగిన న్యాయం చేస్తానని ఎంఎల్ఏ వనమా హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్‌తో పొత్తుకు సూత్రప్రాయ అంగీకారం

**మోడీకి ఇండియా పోబియా**
**మణిపూర్ మంటల వెనుక అమిత్‌షా**
**హత్యకేసులో జగన్, లిక్కర్ కేసులో కేసీఆర్ లొంగిపోయారు**
**చంద్రబాబు పట్ల డెకాయిట్స్‌లా వ్యవహరిస్తున్న సిఐడి**
**మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ**



**ఖమ్మం, సెప్టెంబర్ 10(మనం బ్యూరో):** రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పేర్కొన్నారు. దేశంలో విపక్షకూటమి ఇండియా ఏర్పడిన తరువాత ప్రధాని మోడికి ఇండియా పోబియా పట్టుకుందని ఆరోపించారు. ఇండియా కూటమి ముంబాయి సమావేశంలో నిర్మాణ స్వరూపం తీసుకున్న తరువాత వెంటనే మోడీకి ప్రత్యేక సమావేశాలు గుర్తుకొచ్చాయని విమర్శించారు. ఆదివారం ఖమ్మంలోని సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్‌భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా లేని మహిళా బిల్లు ఇప్పుడే గుర్తుకొచ్చిందని, ఎజెండా లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఏకకాల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ బావిస్తున్నదని ఫెడరల్ వ్యవస్థ కలిగిన భారతదేశంలో జమిలీ ఎన్నికలు సాధ్యం కావన్నారు. ఇండియాకూటమి మరింత బలపడకముందే ఎన్నికలకు పోవాలని బీజేపీ ఆలోచిస్తుం దన్నారు. డిశంబర్‌లో ఎన్నికలు జరిగే 5 రాష్ట్రాలతోపాటు, ఏప్రిల్‌లో జరిగే 5రాష్ట్రాలు పార్లమెంట్ ఎన్నికలు కలిపి జరపాలని బీజేపీ బావిస్తుందన్నారు. ఓటమి భయంతోనే ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. మణిపూర్ మండల వెనుక అమీత్‌షా ఉన్నాడని మణిపూర్ సహజ సంపదను కార్పోరేట్లకు కట్టబెట్టే క్రమంలోనే గిరిజన తెగల మధ్య చిచ్చురేపారన్నారు. తెలుగు ప్రజలను బీజేపీ మోసం చేసిందని రెండు రాష్ట్రాలలో విభజన హామీలను అమలు చేయలేదన్నారు. దేశంలో అధికార పక్షం విపక్షంగా రాజకీయ పార్టీలు చీలిపోయాయని కాని కేసిఆర్ ,జగన్ బీజేపీకి లొంగిపోయారని నారాయణ తెలిపారు. కూతురు లిక్కర్ కేసుకోసం కేసీఆర్ లొంగిపోతే, బాబాయి హత్యకేసులు, తమ్ముడిఅరెస్టు విషయంలో జగన్ లొంగిపోయారన్నారు. కేసీఆర్ బీజేపిని గద్దెక్కించేందుకు ఎం.ఐ.ఎంతో కలిసి ప్రయత్నిస్తున్నారని నారాయణ తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు తీరు చూస్తుంటే సిఐడి డెకాయిట్స్ లావ్యవహరించిందని నారాయణ తెలిపారు. కేసులుంటే విచారణ చేయవచ్చుకాని శనివారం తెల్లవారుజామునుంచి సి.ఐ.డి వెల్లడించిన తీరు చట్టానికి లోబడి లేదన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, ఒక సమయంలో జాతీయ స్థాయిలో చక్రం తిప్పిన చంద్రబాబును అరెస్టుచేసే పద్ధతి ఇదికాదన్నారు. బాబు సైతం బీజేపి పట్ల మెతక వైకరి అవలంబిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమీత్‌షాకు తెలియకుండా చంద్రబాబు నాయుడు అరెస్టు జరగదన్నారు. సనాతన ధర్మం మార్పుకు వ్యతిరేకమని నారాయణ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి జాతీయ స్థాయిలో ఒకే కూటమిలోవున్న కాంగ్రెస్ వామపక్షాలు కలిసి పోటీచేయాలని సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చాయన్నారు. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.కె.జానిమియా, కొండపర్తిగోవిందరావు, గిరిజన సంఘు రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో జనసేవాదళ్

జాతీయస్థాయి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన
సి.పి.ఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



**ఖమ్మం, సెప్టెంబర్ 10(మనం బ్యూరో) :** ప్రజాస్వామ్య పరిరక్షణ మతోన్మాధ శక్తుల నిలురింతలో జనసేవాదళ్ కార్యకర్తలు ముందు వరుసలు నిలువాలని సి.పి.ఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పిలుపునిచ్చారు. సామాన్యుల ఆస్తుల పరిరక్షణ, భూపోరాటాలు మతోన్మాధ శక్తులను ఎదుర్కొనేందుకు చంద్రరాజేశ్వరరావు జనసేవాదళ్‌ను ఏర్పాటు చేశారని నాలుగు దశ్దాకాలంలో దేశవ్యాపిత జనసేవాదల్ చారిత్రిక కార్యక్రమాలను నిర్వహించిందని ఆయన తెలిపారు. ఆదివారంలో ఖమ్మం నగరంలో జనసేవాదళ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభసూచికంగా నారాయణ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జనసేవాదళ్‌కార్యకర్తలతో కలిసి పేరెడ్ నిర్వహించారు. ఈసందర్భంగా నారాయణ మాట్లాడు దేశంలో జనసేవాదళ్ కార్యక్రమాలను మిరంతగా విస్తరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్.ఎస్.ఎస్. దాని అనుబంధ సంస్థలు ప్రజల మధ్య మత చిచ్చును రేపుతున్నాయని దానిని ఎదుర్కొనే సత్తా కమ్యూనిస్టుపార్టీ, జనసేవాదళ్ కార్యకర్తలకే ఉన్నదన్నారు. కులం, మతం ప్రాతిపదికన బీజేపీ వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టాలని మతశక్తులను నిలువరించాలంటే అంకింతభావంతో పాటు క్రమశిక్షణ అవసరమని నారాయణ అన్నారు. భూపోరాటాలలో ప్రజలకు అండగా నిలవాలని, ప్రజా ఆందోళనలో,ఉద్యమాలకు దండుగా నిలువాలని, ఆపదలో ఆదుకోవాలని అదే జనసేవాదళ్ ముఖ్య ఉద్దేశమని నారాయణ స్పష్టం చేశారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా 2024 లో ఢిల్లీలో 1లక్ష మంది కవాత్ చేసే లక్ష్యంగా ఖమ్మంలో శిక్షణ ప్రారంభమైందన్నారు. జాతీయ స్థాయి శిక్షణ ముగిసిన తరువాత, రాష్ట్ర, జిల్లా మండల స్థాయిలలో శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయని నారాయణ తెలిపారు. 10 రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమానికి ఆతిథ్యమించిన ఖమ్మం జిల్లా సమితిని నారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లాకార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేస్, కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె.జానిమియా, కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, మహ్మద్ సలాం, సి.హెచ్.సీతామహాలక్ష్మి, అజ్మీర రామ్మూర్తి, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్, మేకలశ్రీనివాసరావు,ఎ.ఐ.ఎస్.ఎఫ్, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, నానబాల రామకృష్ణ, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు తాటి నిర్మల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు, ఎ.ఐ.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మినారాయణ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బోడా వీరన్న, జిల్లా సమితిసభ్యులు పుచ్చకాయల సుధాకర్, శాఖమూరి శ్రీనివాస్, వై.సాంబశివరెడ్డి, ఎస్.కె.సైదా, బి.నర్సింహా, బి.శ్రావణ్, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు

## సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే ఐలమ్మకు నిజమైన నివాళి

**– సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** తెలంగాణ సాయుధపోరాట యోధురాలు వీరనారి అమరజీవి చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి నున్నా నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళ్ళరించారు.ఆనంతరం జరిగిన సభ లో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే ఐలమ్మకు ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, రాష్ట్ర నాయకులు యం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, బండి పద్మ, మెరుగు రమణ, విష్ణు, బషీర్, శీలం నర్సింహ రావు, నాయకులు భూక్యా శ్రీను, బోడపట్ల సుదర్శన్, టీ.యల్.నర్సయ్య, మాచర్ల గోపాల్, గణపతి, విప్లవకుమార్, డాక్టర్ భారవి, యస్.కె. అఫ్జల్, జె.నాగేశ్వరరావు, భాగం అజిత, బేగం, నాదెండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటికి మువ్వా కృతజ్ఞతలు



**ఖమ్మం, సెప్టెంబర్ 10(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీలో తనను సభ్యునిగా నియమించడంలో సహకరించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి మువ్వా విజయబాబు కృతజ్ఞతలు తెలిపారు. పొంగులేటిని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తనపై నమ్మకముంచి ఇచ్చిన ఈ పదవికి చిత్తశుద్ధితో పనిచేసి న్యాయం చేకూరుస్తానని ఈ సందర్భంగా మువ్వా విజయబాబు పేర్కొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్

**– 14వ డివిజన్ లో 'మువ్వా' ప్రచారం**



**ఖమ్మం, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ఆ పార్టీ మెనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు 14వ డివిజన్ లో ఆదివారం నిర్వహించారు. డివిజన్ లోని ప్రతి గడపకు తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాలను కరపత్రాన్ని అందజేసి వివరించారు. వృద్ధులను, వికలాంగులను, మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారం చేపట్టాక ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని రాబోవు మూడునెలల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.

# విజయవంతమైన నెల నెల వైద్య శిబిరం

## 181 మంది రోగులకు వైద్య సేవలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగిన నెల నెల వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 181 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ, గ్యాస్ ట్రబుల్ జబ్బులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్(ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ గుడిపూడి రాజేష్ (చెవి మొక్కు గొంతు ప్రత్యేక వైద్యులు), డాక్టర్ హస్నద్ బాబా (ఎంబీబీఎస్) రోగులకు వైద్య సేవలు అందించారు. 85 మంది షుగర్ వ్యాధిగ్రస్తులకు, 28 మందికి చెవి ముక్కు గొంతు సమస్యలకు, 36 మందికి సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించగా మరో 32 మందికి శరత్ మాక్సి విజన్ వారిచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. నేలకొండపల్లి గ్రామీణ వైద్యుల సంఘం నుండి బండి పుష్పలత, నాగేశ్వరరావు, తానీషా, రోగులకు బిపి చెకప్ చేయగా, వసుంధర ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఈగ అనిల్ కుమార్, విద్యార్థులు షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ జి ఆర్ సేవ కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ నెల నెల వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వీటికి అనుబంధంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాల




నిర్వహణకు ప్రతినెలా సహకరిస్తున్న దాతలకు, డాక్టర్లు, సిబ్బంది, వాలంటీర్లు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ాఎఖ సేవాకమిటీ సభ్యులు కె.వి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, శీలం అప్పారావు, దండ సూర్యనారాయణ, వల్లంచెట్ల భాస్కరరావు, అపర్ణ, సతీష్, యం నరసింహారావు, భార్గవ, మల్లికార్జున్ వాలంటీర్లుగా సహకరించారు.

# వరాలిచ్చేందుకే తెలంగాణకు సోనియమ్మ రాక!

- 17న పది లక్షల మందితో సభ విజయవంతానికి ఏర్పాట్లు
- ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులందరూ తరలిరండి
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి
- పాలేరు, మధిర, ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో పర్యటన

**ఖమ్మం, సెప్టెంబర్ 10(మనం బ్యూరో) :** తెలంగాణ ప్రజానీకానికి వరాలిచ్చేందుకే తెలంగాణకు సోనియమ్మ వస్తున్నారని... ఈ సభను పది లక్షల మందితో విజయవంతం చేసేందుకు టీపీసీసీ నేతృత్వంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో, మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం, ఖమ్మంనియోజకవర్గం ఖమ్మం నగరంలోని గాంధీచౌక్, బోసుబొమ్మ సెంటర్ ప్రాంతాల్లో, వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల, వైరా పట్టణాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన శు భకార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రాబోవు ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే సంక్షేమ పథకాల వివరాలను తద్వారా తెలంగాణ ప్రజానీకానికి చేకూరే ప్రయోజనాలను వివరించేందుకు ఈనెల 17వ తేదీన హైదరాబాద్ కు వస్తున్నారన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రజల కోసం ఐదు డిక్లరేషన్లు ప్రకటించి స్పష్టమైన హామీ ఇవ్వగా అధికారంలోకి వచ్చాక అమలు చేసే మరికొన్ని వరాలను సోనియమ్మ ప్రకటించనున్నారని తెలిపారు. పది లక్షల మందితో ఈ సభ విజయవంతానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ లక్షలాదిగా తరలివచ్చి ఈ సభ దిగ్విజయంలో తమ వంతు కీలక పాత్ర పోషించాలని



పొంగులేటి పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో పొంగులేటితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మెనిఫెస్టో కమిటీ సభ్యులు ముచ్చా విజయబాబు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి, కార్పొరేటర్ మలీదు జగన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, దేవరపల్లి అనంత రెడ్డి, గుమ్మా రోశయ్య, బాణాల లక్ష్మణ్, షేక్ ఇమామ్, కల్లెం వెంకట్ రెడ్డి, గోనె భుజంగ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, గురుమూర్తి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ పరికపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

# రైతు విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

## ఆలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**దమ్మపేట, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో పామాయిల్ రైతుల విశ్రాంతిభవనాన్ని అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని పామాయిల్ రైతులకు 15 లక్షల వ్యయం కూడిన భవనాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. పామాయిల్ గెలల తీసుకొని వచ్చిన రైతులకు ఆలస్యమైనా ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈ భవనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం దమ్మపేట గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజల కోసం ఓ అజ్ఞాత భక్తుడు సుమారు 30 లక్షల సహాయంతో ఏర్పాటు చేసిన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు,



దొడ్డకుల రాజేశ్వరరావు, దారా యుగంధర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు మంత్రి నివాళి



**ఖమ్మం, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) వర్ధంతి సందర్భంగా రాష్ట రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఆదివారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాం పాలనకు, విసునూరు దేశ్ముఖ్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె అనాడు చేసిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యిందని మంత్రి అన్నారు. చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ.. ఆనాటి దేశ్ముఖ్లు, రజాకార్ల గుండెల్లో దడ పుట్టించాయన్నారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మలా ఉద్యమకారులకు అన్నం పెట్టిన మహనీయురాలు ఐలమ్మ అని మంత్రి పువ్వాడ కీర్తించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్జేసి కృష్ణ, కార్పొరేటర్ లు బిజి. క్లెమెంట్, దండా జ్యోతి రెడ్డి, పగడాల నాగరాజు, అమర గాని వెంకన్న, ఎస్కె షకీన, తాజుద్దీన్, టి. బ్రహ్మం, మేకల సుగుణారావు, రెగళ్ల కొండల్ రావు, శ్రీలక్ష్మి, ఎన్. శ్రీనివాసరావు, కణతాల నర్సింహారావు, మేకల సుగుణ రావు, జక్కుల వెంకట రమణ, కనతాల నరసింహారావు, పేళ్లురి విజయ్ కుమార్, సిద్దా సాహెబ్, చిక్కుళ్ళు నాని, ఎం.సుగుణ, కుదురుపాక నర్సయ్య, బీసీ సంఘాల నాయకులు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి, డివిజన్ ఆఫీసర్ ఈదయ్య, ఏవో మాధవి, బిసి వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు వాగు పాలు

### వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన నీరు అందించాలని దృఢ సంకల్పంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టింది. కానీ త్రాగునీరు ప్రజలకు అందకుండ వాగు పాలవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని మర్కోడు గ్రామ శివారులో మిషన్ భగీరథ పైపు పగిలి గత పది రోజులుగా నీరు వృధాగా వాగులోకి పోతున్న పట్టించుకునే నాథుడే లేకపోయారని, వర్షాకాలంలో ప్రజలు తాగడానికి స్వచ్ఛమైన నీరు లేక వర్షపు నీరు తాగి విష జ్వరాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ లీకేజీలను మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అలుపెరగకుండా పర్యటిస్తున్న వనమా

- పలు వార్డులలో రూ.17 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆరుగురు సీఎంలు దగ్గర పనిచేసిన అనుభవం ఉంది
- కొత్తగూడెంతో విడదీయలేని బంధం





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అలుపెరగకుండా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించబడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అలుపెరగకుండా పర్యటిస్తున్నారు. ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని రామాటాకీసు, మధురబస్తి, సన్యాసి బస్తి, ఎం పవర్ బస్తి ప్రాంతాల్లో ఎంఎల్ఏ వనమా సుడిగాలి పర్యటన చేసి, సుమారు 17 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా కొత్తగూడెంను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నాని అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలన్నదే బిఆర్ఎస్ లక్ష్యమని వనమా తెలిపారు. మొత్తం 215 కోట్ల మంజూరుతో కొత్తగూడెం-పాల్వంచ పట్టణాలకు మహర్దశ పడుతోందని, కొత్తగూడెం నియోజకవర్గంలో శాశ్వత అభివృద్ధి తనతోనే జరిగిందని, తాను హయాంలోనే రైల్వే అండర్ బ్రిడ్జి, మొర్రేడు బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి కట్టించానని, 10 వేల మందికి ఎంతో చారిత్రాకమైన క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేసానని వనమా తెలిపారు. ఎంతో కష్టపడి కొత్తగూడెంకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల మంజూరు చేయించానని వనమా తెలిపారు.

**6 గురు సీఎంల దగ్గర పనిచేసా....**

ఆరుగురు ముఖ్యమంత్రుల దగ్గర పని చేసానని, సంక్షేమ పథకాల అమలులో సిఎం కెసిఆర్ గిన్నీస్ రికార్డు సృష్టించారని, తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందివ్వాలన్నది తన ధ్యేయమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారిగా తీర్చడమే కాకుండా, ఇవ్వని వాగ్దానాలను సైతం అమలు పరుస్తున్నానని ఎంఎల్ఏ వనమా స్పష్టం చేశారు. రాష్ట్రంలో 46 లక్షల మంది పేదలకు పెన్షన్ ఇస్తున్నామని, 3 లక్షల 50 మందికి రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంకా అర్హులైన పేద వారికి కూడా త్వరలో రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు.

**వనమా అంటేనే కొత్తగూడెం..**

వనమా అంటేనే కొత్తగూడెం, కొత్తగూడెం అంటేనే వనమా అని, చావైనా బతుకైనా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలతోనేనని వనమా పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్నానని, ఓడినా గెలిచినా కొత్తగూడెం నియోజకవర్గానికి పనిచేస్తున్నానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నానని వనమా తెలిపారు. కొత్తగూడెంలో పర్యటించిన ఎంఎల్ఏ వనమాకు అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేసారు. వనమా పలుచోట్ల మహిళలతో డ్యాన్సు చేసారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, కౌన్సిలర్లు వేముల ప్రసాద్, కోలాపూరి ధర్మరాజు, అంబుల వేణు, తంగెళ్ల లక్ష్మణ్, ఆమనీ, నేరెళ్ళ సమాక్య, కో ఆప్షన్ సభ్యులు కనుకుంట్ల పార్వతి, దుంపల అనురాధ, దూడల బుచ్చయ్య, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఓఓ శ్రీను, పోస్ట్ ఆఫీసు వాసు, బొందుగుల శ్రీధర్, బి.శ్రీను, హైమత్, మున్నా, ఈశ్వర్, షాబుద్దీన్, బోయ లక్ష్మణ్, కనుకుంట్ల నికిల్, పిల్లి కుమార్, సాంబరెడ్డి, యుసూఫ్, సుందర్ రాజ్, మసూద్, వాజీద్, బాలాజీ నాయక్, సురేందర్, పురుషోత్తం, కొయ్యడ శ్రీను, రాజేందర్, సాయి, పృధ్వీ, ఆసీఫ్, అజిత్, రబ్బాని, సాంబయ్య, ఉమ, చోటేబాబు, బడేబాబు, విల్సన్ బాబు, ఆయిలు, దాము, పోస్టు ఆఫీసు కిరణ్, కూరపాటి సుధాకర్, నాగరాజు, సందీప్, పిడుగు శ్రీను, మేరుగు అనసూర్య మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, స్థానిక వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**– ఐలమ్మ పోరాటాన్ని నేటితరం స్పూర్తిగా తీసుకోవాలి**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**

**– సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (మనంప్రతినిధి) :** దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ నేటితరం యువకులు, మహిళలకు స్పూర్తి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శేషగిరిభవన్లో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భక్తి కోసం, తెలంగాణ విముక్తికోసం చాకలి ఐలమ్మ అలుపెరగని పోరాటాలు చేసిందని, ఆనాటి భూసామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాందిపలికి ఎందరికో స్పూర్తిగా నిలిచిందన్నారు. అగ్ర కులాలు, పెత్తందారుల పెత్తనానికి ఎదురునిలిచి పోరాడిన ధీరశాలి ఐలమ్మ అని, నమ్మిన సిద్ధాంతం కోసం తన అఖరి శ్వాస వరకు పోరాటం చేసిందని గుర్తు చేశారు. వెనుకబడిన సమాజ వెలుగురేఖ చాకలి ఐలమ్మ చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. నాటి త్యాగదనులు, పోరాట యోధుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన భాధ్యత, వారి ఆశయాలన సాధనకోసం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, నాయకులు గోనె సురేష్, కె.సోమయ్య, బిటెక్ శ్రీను, మోహన్, కారం రమేష్, యాకూబ్, బాజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘననివాళి

**– కలెక్టరేట్ లో నివాళులర్పించిన బిసి సంక్షేమ అధికారి ఇందిర**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (మనంప్రతినిధి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తితో ముందుకు సాగాలని బిసి సంక్షేమ అధికారి ఇందిర తెలిపారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పెత్తందారి వ్యవస్థకు, దొరల పాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. మహిళ అయి ఉండి కూడా ప్రజల హక్కుల కోసం ఎలుగెత్తి చాటారని చెప్పారు. దొరల ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పంచి సమసమాజ స్థాపనకు కృషి చేసిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏ ఓ గన్యా, బిసి సంగ నాయకులు చిటికెన ముసలయ్య,ముదిగొండ రాంబాబు, సుంకర అజిత్ కుమార్, శ్రీమతి పోలోజు రాజేశ్వరి, పోగుల లక్ష్మీనారాయణ, మాడిశెట్టి శ్రీనివాస్, కొదుమూరి సత్యనారయణ, ముదురుకొళ్ళ కిషోర్, గుమలాపురం సత్యనారాయణ, శనిగారపు శంకర్, బిసి సంక్షేమ శాఖ సిబ్బంది తడితరులు పాల్గొన్నారు.

## ది బెస్ట్ పాసిబుల్ ఎక్స్‌పీరియన్స్ ఆంగ్లపుస్తకావిష్కరణ




**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** ఖమ్మానికి చెందిన నిశాంత్ ఇంజం రచించిన ది బెస్ట్ పాసిబుల్ ఎక్స్‌పీరియన్స్ ఆంగ్ల పుస్తకాని ఆదివారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ పుస్తకం అమెరికాలో పబ్లిష్ కాబడి ఎన్నో ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా ప్రముఖ ఆంగ్ల రచయిత ఏవి రమణమూర్తి మాట్లాడుతూ 11 కథలతో ప్రచురితమైన ది బెస్ట్ పాసిబుల్ ఎక్స్‌పీరియన్స్ పుస్తకం అద్భుతంగా ఉందన్నారు. తొలి ప్రయత్నంలోనే అమెరికా పబ్లిషర్ని ఆకట్టుకోవడం గొప్ప విషయమన్నారు. తెలుగు వాడిగా అమెరికాలో ఉద్యోగరీత్యా ఉన్నప్పటికీ ఆంగ్లంలో కథల సంపుటిని రచించి తెలుగు రాష్ట్రాలకు గర్వంగా నిలిచారని పేర్కొంటూ నిశాంత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి సీతారాం సమన్వయకర్తగా వ్యవహరించగా ఐవి రమణా రావు, ప్రముఖ కవి, విమర్శకులు ప్రసేన్, పుస్తక రచయిత నిశాంత్ ఇంజం, భీమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మునుకుళ్ల మేజర్ కాల్వకు గండి...


...గతంలో మూడుసార్లు ఇదే తంతు ... ఉద్దేశ్యపూర్వకంగానే చేస్తున్నారంటున్న రైతులు



**కల్లూరు సెప్టెంబర్ 10( మనం న్యూస్ ):** కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కావాలనే ఉద్దేశపూర్వకంగా కాలువకు గండి కొట్టి రైతులను నష్టపరుస్తున్నారని మండల పరిధిలోని చంద్రుపట్ల, రఘునాధబంజర కు చెందిన రైతులు ఆవేదన చెందుతున్నారు. ఒక్కసారి జరిగిందంటే ఏదో పొరపాటుగా జరిగిందని అనుకోవచ్చు. ఇప్పటికి మూడుసార్లు గండి కొట్టటంతో, దుండగుల పైశాచిక ఆనందానికి రైతులు బలైపోతున్నారని అంటున్నారు. రఘునాథ బంజర దగ్గర మధిర మెయిన్ కెనాల్ కు అనుసంధానంగా ఉన్న మునుకుళ్ళ మేజర్ కాలువ కట్టకు గుర్తుతెలియని దుండగులు గండికొడుతున్నారని అన్నారు. ప్రభుత్వ నియమ నియమ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నీటి చోరీకి పాల్పడుతూ కాలువకు గండి పెడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని రైతులు ఆరోపించారు. సాగర్ కాలవను నిరంతరం పర్యవేక్షించే అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కాని పరిస్థితని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం రైతులు పంట నష్టపోకుండా పొలాలకు నీరు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తూ ఉంటే కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరు దుర్వినియోగం అవుతుందని అంటున్నారు. కాలువలకు గండి పెట్టవలసిన అవసరం ఏంటి? వ్యక్తిగత ప్రయోజనాలేమైన ఉన్నాయా? ఇంతకు దుండగులు ఎవరు? నీటితో మునిగిపోయిన పొలాలకు నష్ట పరిహారం చెల్లించేది ఎవరు? జాడ తెలిస్తే దుండగులపై చర్యలేమిటి? గట్లపై గండ్లు పడుతున్నాయని ఆవేదన చెందుతున్న రైతులకు భరోసా ఏంటి?రఘునాథ బంజర, చంద్రుపట్ల గ్రామానికి చెందిన కొంతమంది రైతులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చంద్రుపట్ల గ్రామానికి చెందిన రైతులు ఎన్ఎస్ పి కార్యాలయం వద్దకు చేరుకుని అధికారులను ఫోన్ లో సంప్రదించగా క్షేత్రస్థాయిలో విచారించి దుండగులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ విషయం పై డిఇఇ రత్నాకర్ ను వివరణ కోరగా ఆయన స్పందిస్తూ వెంటనే గండి పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని, కాలువకు గండిపెట్టిన గుర్తు తెలియని దుండగులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గతంలో మూడుసార్లు జరిగిన పట్టించుకోని అధికారులు ఈసారైనా కాలువ గండిని పూడ్చి, దుండగలపై చర్యలు తీసుకుంటారో, లేదో వేచి చూద్దాం....

# కొత్తగూడెం బీజేపీ టికెట్ కోసం రంగాకిరణ్ దరఖాస్తు

**– బిజెపిలో కీలక నేతగా గుర్తింపు – బిజెపిని బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర**





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలంటూ, ఆదివారం హైదరాబాద్ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ ఓబిసి కే వి రంగాకిరణ్ తన దరఖాస్తును అందచేశారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తులు అందజేయడానికి నేడు ఆఖరి రోజు కావడంతో ఆయన నేడు రాష్ట్ర కార్యాలయంలో తమ దరఖాస్తు పరిశీలన కొరకు అందజేశారు. ఈ సందర్భంగా కెవి రంగాకిరణ్ మాట్లాడుతూ, పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కొరకు చేసిన కృషి, సనాతన ధర్మాన్ని హిందుత్వ భావజాలాన్ని భావితరాలకు అందించేందుకు తాను చేసిన ఆధ్యాత్మిక, పలు సేవా కార్యక్రమాల తోపాటు బిసి సామాజిక వర్గం కావడంతో పార్టీ తనకు పోటీ చేసే అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రంగాకిరణ్ బిజెపి పార్టీ ఇచ్చిన కార్యక్రమాలతో పాటు స్థానిక ప్రజా సమస్యలపై పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి లో బిఎంఎస్ , పార్టీలోని వివిధ క్షేత్రాల అభివృద్ధి కొరకు కృషి చేసారు. మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామా యాత్రలో ఈవెంట్స్ అండ్ ఇంటరాక్షన్ కమిటీ కన్వీనర్ గా 40 రోజులు పూర్తి సమయం కేటాయించి అంకితభావంతో పనిచేసి పార్టీ పెద్దల మన్ననలు పొందారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో రాంనగర్ కార్పొరేటర్ రవి చారి గెలుపులో ఆయన కీలకపాత్ర వహించారు. దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో , ఖమ్మం కార్పొరేషన్, , కొత్తగూడెం మున్సిపాలిటీ ఎన్నికల్లో పనిచేశారు. ఓబిసి జాతీయ మీడియా సెల్ కోఆర్డినేటర్ గా పల్లె పల్లెకు ఓబీసీ గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మండలాల్లో విజవంతంగా పూర్తిచేశారు. ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు అలయాల అభివృద్ధి కొరకు విశేష కృషి చేసారు. అదేవిధంగా మూడు సంవత్సరాలుగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రతి ఏడాది 50 నుండి 60 వేల మంది భక్తులతో చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమం 'లక్ష దీపోత్సవ' కార్యక్ర మం ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆర్ కె చారిటబుల్ సర్వీస్ సొసైటీ ద్వారా కోవిడ్ సమయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆనాటి జిల్లా కలెక్టర్ ఎంవి రెడ్డితో ప్రశంసలు అందుకున్నారు. అదేవిధంగా ఆర్కే మీడియా పేరుతో న్యూస్ ఛానల్ నడుపుతూ, మీడియా రంగంలో ఉండటం, బీసీ సామాజిక వర్గం కావడంతో బీసీ కులాల మద్దతు ఆయనకు అనుకూల అంశాలుగా ఉన్నాయి. ఈకార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు , ఎస్ సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మరో భూ పోరాటానికి సిద్ధం కావాలి

**సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి**



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, తుపాకీ పట్టిన మట్టి మనిషి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో పేదలు మరో భూ పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె వి రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాటి సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నైజాం నవాబుకు, జమీందారులకు వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి కావాలని ఉద్యమించిన తీరు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. తన భూమిని విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి ఆక్రమించుకోవ డానికి వచ్చిన సమయంలో ఐలమ్మ ఎర్ర జెండా పట్టి భూస్వామిని ఎదిరించి, సంఘం అండతో తన భూమిని కాపాడుకున్నాం న్నారు. నేడు రాష్ట్రంలో అనేక జిల్లాలలో ఇంకా లక్షలాది ఎకరాల మిగులు భూములు ఉన్నాయ న్నారు. అట్టి భూములను రాజ్యాధికారంతో పాలకులు, కార్పొరేట్ శక్తులు, పెత్తందార్లు కాజేస్తున్నారన్నారు. అధికారం మాటున జరిగే భూఆక్రమణలపై పేదలంతా ఐక్యంగా ఉద్యమించి ఐలమ్మ స్ఫూర్తితో వాటిని సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చనరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు. పగిడికత్తుల నాగేశ్వరరావు, దండ సూర్యనారాయణ, కె జానకి, మంగమ్మ, కాసాని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, యం, నరసింహారావు, బొడ్డు ఆంజనేయులు తధితరులు పాల్గొన్నారు.

# పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గాలకు బిజెపి అభ్యర్థిత్వం కోసం జోగి వెంకటేష్ దరఖాస్తు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 10(మనం న్యూస్):** పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గం బిజెపి తరఫున అవకాశం కల్పించాలని జోగి వెంకటేష్ ఆదివారం హైదరాబాదులో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈటల రాజేందర్ ఆశీస్సులతో చలకొయ్యలపాడు గ్రామం ముదిరాజు సంఘానికి అధ్యక్షుడిగా ఉంటూ బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నా రు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ బిజెపి పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఈ దేశానికి బిజెపి పార్టీ న్యాయం చేయగలరని భరోసా ఇస్తూ రాబోయే ఎన్నికల్లో కొత్తగూడెం పాలేరు నియోజకవర్గాల్లో తనకు అవకాశం ఇవ్వాలని దరఖాస్తు చేశారు పాలేరు నియోజకవర్గంలో తమ సామాజిక కులం ఎక్కువ ఉన్నందున పాలేరు సీటు తనకి ఇస్తే తన గెలుపు నల్లేరు మీద నడకే అని ఆయన తిరుమలయపాలెంలో విలేకరులతో తెలిపారు ఈటెల రాజేందర్ ఆశీస్సులతో తనకు టికెట్ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు నన్ను దీవించి ఆశీర్వదించి పాలేరు ప్రజలు బీసీలకు పట్టం కట్టాలని ఆయన కోరారు

# గణేష్ ఉత్సవాలు సమిష్టిగా, నిర్వహించాలి

**ఉత్సవ కమిటీకి సలహాలు సూచనలు చేసిన ఎస్ఐ**



**బూర్గంపహడ్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** మండలానికి చెందిన ఉత్సవ కమిటీ సభ్యులకు ఎస్ఐ రాజ్ కుమార్ పలు సూచనలు చేశారు. మండల పరిధిలో వినాయక చవితి సందర్భంగా మండపాలలో ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కచ్చితంగా పోలీస్ వారి పర్మిషన్ తీసుకోవాలని, ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారుల నుండి డిడి కట్టి అనుమతులు పొందాలని, మండపాలను రోడ్డుకు అడ్డంగా వేయరాదని, మైక్ పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. అసభ్య నృత్యాలు చేయడం,బలవంతపు చందాలు వసూలు చేయడం వంటి అంశాలపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఊరేగింపు నిర్వహన సమయం ముందుగానే పోలీస్ స్టేషన్లో తెలపాలన్నారు. నిమజ్జనానికి పిల్లలను తీసుకు వెళ్ళవద్దన్నారు. మతాలకు అతీతంగా ఈ పండుగ జరుపకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ నాగబిక్షం, వివిధ ఉత్సవ కమిటీల సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# టిపిఈటిసి జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్ ప్రమాణ స్వీకారం




**భద్రాచలం, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** నియోజవర్గ ప్రైవేట్ ఎలక్ట్రికల్ ట్రేడ్ యూనియన్ టి పి ఈ టి సి (బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం )అధ్యక్షులు చుక్క సుధాకర్ జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరై ఎలక్ట్రిక్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తిసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. నావంతుగా 3 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. తదుపరి బిల్డింగ్ నిర్మాణం ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత నిర్మాణం చేపడతానని అన్నారు. అర్హులైన వారికీ బీసీ బంధు, దళిత బంధు వచ్చేవిదంగా నావంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా జిల్లా యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన చుక్క సుధాకర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షులు చిన్నోజు రాజేశ్వర్ రావు ,జిల్లా నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, మండల పార్టీ ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ భూమికోసం, ముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ ప్రజల తెగులు పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటి చెప్పిన స్వర్గీయ తెలంగాణ వీర వనిత, తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, వైస్ ఎంపీపీ సూరనేని రామకోటేశ్వర, స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు, రేమడిచర్ల సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తంరాజు, పెద్దగోపురం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్, ఎస్సీ సెల్ ఇనపనూరి భాస్కర రావు, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి, తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణాలు ఇవ్వాలి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** అర్హులైన ప్రతి రైతుకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణాల మంజూరులో బ్యాంకర్లు నో డ్యూస్ సర్టిఫికెట్ పేరుతో ఇబ్బందులకు గురి చేయటం దారుణమన్నారు. గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు రుణాలను ఇచ్చిన హామీ ప్రకారం సకాలంలో మాఫీ చేయకపోవడంతో తెచ్చిన అప్పుకు వడ్డీ రెట్టింపైన కూడా ప్రతి ఏటా తిరిగి ప్రైవేటుగా అప్పులు చేసి రుణాలు రెన్యువల్ చేసుకున్నారన్నారు. గత కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణాలను మాఫీ చేయగా తిరిగి రుణాల కోసం రైతులు బ్యాంకు వద్దకు వెళ్లగా నో డ్యూ సర్టిఫికెట్ తీసుకురావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లుగా రైతులు అప్పులు రెన్యువల్ చేసుకునే సమయంలో నో డ్యూస్ సర్టిఫికెట్ అడగని బ్యాంకర్లు రుణమాఫీ వచ్చిన తర్వాత ఎందుకు అడుగుతున్నారంటూ ప్రశ్నించారు. ప్రత్యేకించి స్థానిక కోపరేటివ్ బ్యాంకు అధికారులు రైతుల పట్ల చులకన భావంతో వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా బ్యాంకర్లు రుణాల మంజూరులో రైతులను ఇబ్బంది పెట్టకుండా సహకరించాలని వారికి మంజూరైన రుణమాఫీని వారి ఖాతాలోనే నేరుగా జమ చేయాలన్నారు. లేని ఎడల రైతులను సమీకరించి బ్యాంకులను ముట్టడించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు రచ్చ నరసింహారావు, కె.వి రామిరెడ్డి, మంకెనపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ క్రాఫ్ కేర్ 19 వ బ్రాంచ్ ప్రారంభం

**కల్లూరు టౌన్, సెప్టెంబర్10(మనం న్యూస్):** తెలంగాణలో వ్యవసాయమే అతిపెద్ద రంగం. వ్యవసాయం ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని రైతులకు హోల్ సేల్ ధరలకే అన్నిరకాల కంపెనీల పెస్టిసైడ్స్ అందించాలనే సంకల్పంతో ఫ్యూచర్ క్రాఫ్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ప్రారంభించినట్లు ఫ్యూచర్ క్రాఫ్ కేర్ డైరెక్టర్ సుమంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటికే 18 బ్రాంచ్ లు ప్రారంభించామని, ఆది వారం కల్లూరు నందు 19వ బ్రాంచ్ ప్రారంభిస్తున్నామని అన్నారు. సత్తుపల్లి క్లస్టర్ మేనేజర్ గా వద్రాణపు శివకుమార్ ఉంటారని తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మండల అగ్రికల్చర్ వ్యవసాయ అధికారిణి రూప పాల్గొని మండల ప్రధాన రహదారి వెంబడి అంబేద్కర్ నగర్ దగ్గర మెయిన్ రోడ్ లో ఎఫ్ సి సి 19 వ బ్రాంచ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల అనుమతులు కలిగిన పెస్టిసైడ్స్ మాత్రమే అమ్మకాలు జరిపి రైతులకు వ్యవసాయ రంగానికి మేలు చేసే విధంగా ఉండాలని ఎఫ్ సి సి డైరెక్టర్ కు సూచించారు. భవిష్యత్తులో మరెన్నో బ్రాంచీలు ప్రారంభించి, ఉన్న స్థాయికి కంపెనీ ఎదగాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి చేసిన సేవలను గుర్తించి రైతులు ఏవో



రూపను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంసి ఆర్ యం నరేష్, ఏప్ఎంసి టెర్రిటోరీ శ్రీనివాస రెడ్డి, ఎఫ్ఎంసి కల్లూరు ఎండిఓ సుధాకర్, రైతులు, పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ త్యాగం వృధా కానివ్వం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ నిజాము నవాబుల వ్యతిరేకంగా విరోచితంగా సాగిన రైతాంగ తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో వీరోచితంగా పోరాడిన వీర వనితని చాకలి ఐలమ్మ ఆశయాలను ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు కదలాలని అధ్యక్షులు కొత్తపల్లి వెంకన్న పిలుపునిచ్చారు ఆదివారం కాకరవాయి గ్రామంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు గంగా ఆయన మాట్లాడుతూ నాటి నైజాం ప్రభుత్వం నాలుగువేల మంది యువకిశోరాలను పొట్టను పెట్టుకొని నాలుగువేల గ్రామాలపైగా విముక్తి చేసి బాంచను ద్వారా అన్న మనుషులను బంధుకు పట్టించి విష్ణువు దేశముకు దొర ఆగడాలని ఎదిరించిన గొప్ప వనితని ఆయన అన్నారు రైతాంగ సాయుధ పోరాటం ఒక్క కమ్యూనిస్టుల సంతమని అది నిర్మించి హక్కు వారికే ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వీరబోయిన మౌనిక శ్రీనివాస్ రజక సంఘం ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీను రజక యూత్ అధ్యక్షులు కొత్తపల్లి మధు గోపాల్ మోర్పాక నాగయ్య రాములు కొత్తపల్లి




పుల్లయ్య కొత్తపల్లి వెంకన్న కొత్తపల్లి సైదులు కొత్తపల్లి నాగయ్య కొత్తపల్లి మధు కొత్తపల్లి కృష్ణ దామర్ల కృష్ణ ఏనుగంటి కృష్ణ పాల్గొన్నారు

# తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గా గుగులోత్ సురేష్ నాయక్ నియామకం



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** తెలంగాణ గిరిజన సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గా తిరుమలాయపాలేం మండల పరిధిలోని బచ్చోడు తండాకీ చేందిన గుగులోత్ సురేష్ నాయక్ నియమీతులైనారు. హైదరాబాద్ లోనీ గీరిజన సేవలాల్ మహారాజ్ భవన్లో జరిగిన గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో గౌరవ జాతీయ అధ్యక్షులు డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ సంఘం కో ఆర్డినేటర్ గా గుగులోత్ సురేష్ నాయక్ని నియమించడం జరిగింది. గుగులోత్ సురేష్ నాయక్ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తునే అణగారిన వర్గాల ప్రజల కోసం పోరాడుతున్నారు తను కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్ ఆర్ డీగ్రీనీ పోందారు. గిరిజన ప్రజల చైతన్యం కోసం, వారీ హక్కుల కోసం నిరంతరం శ్రమించి పోరాడాలనీ గౌరవ జాతీయ అధ్యక్షులు డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ కోనియాడారు. ఈ సందర్భంగా గుగులోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జీల్లా కో ఆర్డినేటర్ గా నియమించి నందుకు కృతజ్ఞతుడై ఉంటానని తెలిపారు.

# పెద్దమ్మ తల్లి పాండవుల దేవాలయానికి రాయల విరాళం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): :** నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల కేంద్రంలో కట్టలమ్మ చెరువు కట్ట వద్ద నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి పాండవుల దేవాలయానికి టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆదివారం 25 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బోదులబండ సొసైటీ వైస్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదల్ కన్వీనర్ బచ్చలకూరి నాయగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపొతుల అంజనీ, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి నాగరాజు, మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు గొప్ప వరం సిఎంఆర్ఎఫ్

## నియోజకవర్గం వ్యాప్తంగా 93 మందికి రూ.50,64,000 విలువైన చెక్కుల పంపిణీ
## 2019–2023 వరకు 5001 మందికి 25,26,96,901 విలువైన చెక్కుల పంపిణీ
## త్వరలో 3 వేల మందికి గృహలక్ష్మి పథకం అమలు
## ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య



**సత్తుపల్లి, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురి కాడదని ముఖ్యమంత్రి దూర దృష్టితో సీఎం రిలీఫ్ ఫండ్ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరుగుతుందని 2019 నుంచి 2023 వరకు 5001 లబ్ధిదారులకు 25 కోట్ల 26 లక్షల 96 వేల 90 1 రూపాయి విలువగల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి ,తల్లాడ, వేంసూరు, మండలాలకు చెందిన 93మందికి 50,64 ,000/- విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు, సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ. బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని జాతీయ పార్టీలకు అన్ని రాష్ట్రాల్లో దళిత బంధు అమలు చేసే సత్తా కాంగ్రెస్ కానీ బిజెపి కానీ ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు, త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా మూడు వేల మందికి లబ్ధిదారులకు గృహ లక్ష్మీ పథకం అమలవుతుందని జిల్లా కలెక్టర్ ఉత్తరాలు వెలబడిన వెంటనే గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 25 కి పైగా మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసి ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థుల నియోజకవర్గంలో పదుల సంఖ్యలో మెడికల్ లో సీటు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని, 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీకి మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని ఆలోచన ఎందుకు రాలేదని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు, అనంతరం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసి ఇటీవల మెడికల్ కాలేజీలో సీటు పొందిన రామానగరం గ్రామానికి చెందినఎద్దు సౌమ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య , ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు,తల్లాడ , పెనుబల్లి, కల్లూరు ,వేంసూర్, మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు పలువురు సర్పంచులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు....

# టీపీసీసీ ఛార్జిషీట్ కమిటీ, ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా మద్ది శ్రీనివాస్ రెడ్డి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 10 (మనం న్యూస్ ):** టీపీసీసీ ఛార్జిషీట్ కమిటీ ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి కి స్థానం దక్కింది. అలంపూర్ మాజీ ఎంఎల్ఏ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, చైర్మన్ గా ఈ కమిటీకి వ్యవహారిస్తారు. ఖమ్మం రూరల్ మండలం, పాలేరు నియోజకవర్గం, గోళ్ళపాడు గ్రామానికి చెందిన మద్ది శ్రీనివాసరెడ్డి విద్యార్థి దశ నుంచి, కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతున్నారు. ఖమ్మం రూరల్ మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులుగా, మండల యువజన కాంగ్రెస్ నాయకునిగా, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ లలో కాంగ్రెస్ విద్యార్థి సంఘ నాయకునిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోర్టులో లీగల్ సెల్ జిల్లా కన్వనర్ గా పని చేశారు. గత 3 సంవత్సరాలనుండి టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా, కొనసాగుతు న్నారు. ఈ సందర్భంగా మద్ది మాట్లాడుతూ, తనకు పదవి ఇప్పించిన రేణుకా చౌదరికి, రేవంత్ రెడ్డికి, మల్లు బట్టి విక్రమార్కకి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# చాకలి ఐలమ్మ త్యాగం వృధా కానివ్వం



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో ప్రజల పక్షాన నిలబడి తన జీవితాన్ని అంకితం చేసిన వీరనారి చిట్యాల ఐలమ్మ త్యాగం వృధా కానివ్వమని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు. ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో 38 వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ వీర వనిత రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఆయన ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో నాగాటి సురేష్ కొమ్ము నాగేశ్వరరావు సోమపువ్వు రాము సీమ మధు కొమ్ము కిరణ్ గుండు నాగరాజు ఏనుకూరు నాగరాజు రాజేషు సుంచు మహేష్ వెంకన్న రాఘవులు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నేతల ఆర్థిక సహాయం



**కూసుమంచి, సెప్టెంబర్ 10(మనం న్యూస్) :** కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతు మరణించిన చిర్రా గాంధీ కుటుంబసభ్యులను డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ పరామర్శించి పది వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మల్లేడు వెంకన్న , గ్రామ శాఖ అధ్యక్షులు బోల్లికొండ శ్రీకాంత్ ,చిర్ర తిరపయ ,టేకుమట్ల వీరబాబు , ఇదేగాని వీరయ్య పాల్గొన్నారు.

# నేడు తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

## బీరోలు గ్రామంలో సిపిఎం నిరసన



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు నిరుద్యోగం ఉపాధి కుదింపునకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 11న తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జోన్ కన్వీనర్ నాగటి సురేష్ తుళ్లూరి నాగేశ్వరరావు కోరారు. ఆదివారం బీరోలు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గోపోజు రవికుమార్ చాగంటి వెంకన్న చాగంటి బాబు దాసు బాబు చాగంటి పద్మ చాగంటి ఈరమ్మ ఉమా లక్ష్మి పాల్గొన్నారు

# విద్యతోపాటు విలువలు పెంచేదే బాలసాహిత్యం

## –కృష్ణార్జున్ బాలసాహిత్యాన్ని ఆవిష్కరించిన మువ్వా శ్రీనివాస్



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** నేటితరం విద్యార్థులు బడికి వచ్చే సమయానికే సామాజిక మాధ్యమాలలోని కాలుష్యాన్ని మనసులలో నింపుకొని వస్తున్నారని, వీటిని తొలగించి విలువలను అందించే బాలసాహిత్యాన్ని రాయాల్సిన బాధ్యత ఉపాధ్యాయ కవులు, రచయితలపై ఉందని ప్రముఖ కవి, విద్యావేత్త, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక కళాభారతిలో సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో రంగపురి కృష్ణార్జున్ రచించిన బాల సాహిత్యం చరితార్థ శతకం, రజోత్సవ కథలు పుస్తకాలను మువ్వా శ్రీనివాస్ తోపాటు అతిథులు ఆవిష్కరించారు. మధుసూదన రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తే సరిపోయేదని వర్తమానంలో వస్తున్న విపరీత ధోరణులు పిల్లలపై ప్రభావం చూపుతున్న తరుణంలో విలువల విద్యను అందించాల్సిన బాధ్యత కూడా ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుస్తకావిష్కరణల అనంతరం తొలి ప్రతులను కృష్ణార్జున్ తల్లిదండ్రులు కోటిరామ్మూర్తి, సుశీలకు, మిత్రుడు ఏవీ.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అంకితమిచ్చి వారిని ఘనంగా సత్కరించారు. చరితార్థ శతకాన్ని కన్నెగంటి వెంకటయ్య, రజతోత్సవాన్ని చిమ్మపూడి కళ్యాణశర్మ పుస్తక సమీక్ష చేసారు. సమావేశంలో పాల్గొన్న పలువురు అతిథులు, సాహితీవేత్తలు మాట్లాడుతూ బాల సాహితీవేత్తగా కృష్ణార్జున్ సమాజానికి విలువైన సాహిత్యాన్ని అందచేశారని అన్నారు. సమష్టి కుటుంబ వ్యవస్థ కనుమరుగౌతున్న తరుణంలో ఇంటివద్ద పిల్లలను పట్టించుకునే వారు కరువౌతున్నారనీ, తల్లిదండ్రుల బాధ్యతలను కూడా పాఠశాలలో ఉపాధ్యాయులే నిర్వర్తించాల్సి వస్తున్నదని వివరించారు. కార్యక్రమంలో దమ్మపేట మండల విద్యాధికారి లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు జగపతి, పద్మావతి, బాలసాహితీవేత్తలు వురిమళ్ళ సునంద, కన్నెగంటి వెంకటయ్య, కోండ్రు బ్రహ్మం, రంగపురి వెంకటేశ్వరరావు, సృజన నిర్వాహకులు మధుసూదనరాజు, జి.రామకృష్ణ, పసుపులేటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పిడి,శ్రీనివాసరెడ్డి, కళ్యాణశర్మ, పిల్లి మల్లికార్జున రావు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా అతిథులను కృష్ణార్జున్, సుజాత దంపతులు శాలువా,జ్ఞాపిక,పూలమాలలతో సత్కరించారు. కవి కృష్ణార్జున్ ను సృజన, జాషువా సాహిత్య వేదిక(ఖమ్మం),బాల సాహిత్య వేదిక(ఖమ్మం),సత్తుపల్లి, దమ్మపేట మండలాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

# సైకిలింగ్ తొ జీవన ప్రమాణం మెరుగు



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 10(మనం న్యూస్):** సైక్లింగ్ తో జీవన ప్రమాణం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని సి.పి.ఎం ఆఫీస్ పక్కన నూతనంగా ప్రారంభించిన శ్రీ సౌభాగ్య సైకిల్స్, స్పోర్ట్స్ షోరూమ్ ను సందర్శించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. నేటి సమాజంలో శారీరక శ్రమ కొరబడిందని, ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగంను పెంచుకోవాలని, తద్వారా వ్యాయామం జరుగుతుందని అన్నారు. సైకిల్స్ తో పాటుగా స్పోర్ట్స్ ఫిట్నెస్ ఉపకరణాలు అన్నీ ఒకే చోట శ్రీ సౌభాగ్య సైకిల్స్ షో రూమ్ లో లభించడం శుభ పరిణామం అన్నారు. నాణ్యమైన నమ్మకమైన కంపెనీల ఉత్పత్తులను ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచడం నిజంగా సదవకాశమే అన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి, కొండూరు సుధాకర్ లు వేరువేరుగా శ్రీ సౌభాగ్య సైకిల్ షోరూంను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోరంపూడి పాండు, సిపిఐ జిల్లా కార్యవర్గ సదులు దండు ఆదినారాయణ పలు పార్టీలకు చెందిన నాయకులు పట్టణ ప్రముఖులు అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి

### వార్త తెలుసుకున్న కుమార్తె గుండెపోటుతో మృతి

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్ ):** సత్తుపల్లి మండలం, రేజర్ల పంచాయతీకి చెందిన సీనియర్ న్యాయవాది గొర్ల రామచంద్రారెడ్డి తల్లి రాఘవమ్మ (70) శనివారం సాయంత్రం గం.8.00 సమయంలో గ్రామంలో రోడ్డు దాటుతుండగా అతివేగం, అజాగ్రత్తగా వచ్చిన ద్విచక్ర వాహనం ఒకటి బలంగా ఢీకొన్నది. దీంతో తీవ్ర గాయాల పాలైన రాఘవమ్మను ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో కన్ను మూసింది. ఈ సమాచారం అందుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నూజివీడు సమీపంలోని జగవెల్లి గ్రామంలో నివాసం ఉంటున్న ఆమె కుమార్తె నాగమణి(40) గుండెపోటుతో మృతి చెందారు.ఈ సంఘటన గ్రామంలో విషాద ఛాయలు నింపింది.



## గాంధీజీ' క్లాత్ బ్యాంక్ నుండి 'థెరిసా' సేవాసదనానికి దుస్తుల వితరణ

**మధిర, సెప్టెంబర్ 10(మనం న్యూస్):** మధిర పట్టణంలో అజాద్ రోడ్డు లో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశ మిత్ర) లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం నుండి ఆర్ సి ఎం చర్చి వెనుక స్పెషల్ ఎడ్యుకేటర్ నల్లపు స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సదనంకు వివిధ దాతలు ద్వారా సేకరించిన పాత బట్టలను కొండయ్య బృందం స్వర్ణకు అందజేసినారు.ఈ కార్యక్రమం లో వాలంటీర్లు అంజి గోపి పండు శ్యామ్ పాల్గొన్నారు.



## స్వాగత్ రెస్టారెంట్ ప్రారంభించిన సండ్ర

**కల్లూరు టౌన్ సెప్టెంబర్ 10(మనం న్యూస్)** కల్లూరు మండల పరిధిలోని ప్రధాన రహదారి కృష్ణ మార్కెట్ యార్డ్ ఎదురుగా నూతనంగా స్వాగత్ రెస్టారెంట్ అండ్ మినీ ఏసీ ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కల్లూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్కినేని నీరజ రఘు ఆదివారం ప్రారంభించారు. నూతనంగా ప్రారంభించిన రెస్టారెంట్ ప్రజలకు నాణ్యతమైన భోజనం అందించాలని, డబ్బు కాదు ముఖ్యం మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రెస్టారెంట్ యాజమాన్యం కళ్యాణ్ కిషోర్, ఆసిఫ్, దోసపాటి నాగేశ్వరరావు లకు సూచనలు ఇచ్చి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలేపు రామారావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరావు, మండల సెక్రెటరీ కొరకప్పు ప్రసాద్ , సర్పంచ్ నందిగామ ప్రసాద్,సోషల్ మీడియా అధ్యక్షులు కిరణ్ కుమార్,అంజి తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శప్రాయులు చాకలి ఐలమ్మ

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దుస్స వెంకటేశ్వర్లు

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 10(మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శప్రాయురాలు చాకలి ఐలమ్మ అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నాడు చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో గలా బి ఎస్ ఎన్ ఎల్ ఆఫీస్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పులా మాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం .ముందుగా ఆమె విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు చిల్లపల్లి మాధవరావు, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, రజక సంఘం నాయకులు బలుసుపాటి ధను పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భవిష్యత్ తరాలకు ఆమె వీరత్వం చరిత్ర తెలిసేవిధంగా పాఠ్యపుస్తకాల్లో ఆమె ఒక చరిత్రను పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణవరపు రామకృష్ణ, రాయల కృష్ణ, వల్లూరి శ్రీను, బలుసుపాటి కృష్ణ, పంతాొగి వెంకటేశ్వరరావు, పంతంగి నాగేంద్ర రావు, సాంబ, సాయి, వల్లూరు మహేష్, బాలకృష్ణ, పాల్గొన్నారు.



## భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**భద్రాచలం, సెప్టెంబర్ 10( మనం న్యూస్):** భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికయింది .అధ్యక్షులుగా పలివెల రవికుమార్( శ్రీ కోమల హై స్కూల్) కార్యదర్శిగా అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి( జ్యోతి హై స్కూల్) భద్రాచలం ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సమావేశం ఆదివారం భద్రాచలంలోని స్థానిక జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై వాటి పరిష్కారానికి అసోసియేషన్ చేసినటువంటి కృషిని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల రికగ్నిషన్ రెన్యూవల్ కు సంబంధించి ఆయా పాఠశాలల కరస్పాండెంట్ ఎటువంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా ఉన్నతాధికారుల తో సమన్వయం చేసుకుంటూ అండగా ఉన్నామని ఉద్ఘాటించారు అలాగే భవిష్యత్తులో కూడా అసోసియేషన్ లో ఉన్నటువంటి ప్రతి ప్రైవేటు పాఠశాలల కు ఎటువంటి సమస్య వచ్చినా తమ ముందుండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీని



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా గోడపర్తి రాంబాబు( శాంతి విద్యా నికేతన్ నాగినేని (ప్రోలు) , ఉపాధ్యక్షులుగా బి నాగేశ్వరరావు( బ్రిలియంట్ హై స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ సారపాక) , జాయింట్ సెక్రటరీగా గౌరీ శంకర్( శాంతి విద్యా నికేతన్ హై స్కూల్ చర్ల) , ఈసీ సభ్యులుగా పి సురేష్ బాబు( సమత హై స్కూల్, భద్రాచలం, జె మణికంఠ( గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం) , లైక్ పాషా( న్యూ సెంచరీ హై స్కూల్ బూర్గంపాడు) , గిరి( గురుదేవ్ హైస్కూల్ చర్ల), ఈ సమావేశంలో మునికేశవ్ ( రూప స్కూల్ భద్రాచలం) , అబ్రహం సెయింట్ పాల్స్ హై స్కూల్,కోటిరెడ్డి( శ్రీనివాస విద్యా నికేతన్ లక్ష్మీపురం) , కిషోర్( దివ్య హై స్కూల్, భద్రాచలం) రమణ( దివ్య హై స్కూల్, భద్రాచలం) పాల్గొన్నారు.



## బదిలిపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ కు సన్మానం

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు బదిలీపై అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ కు వెళ్తున్న సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ రతీష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు, కృష్ణ మూర్తి, కానిస్టేబుల్ ఎం. శ్రీను, వై.శ్రీను వెంకటేశ్వర్లు, శివ, హోంగార్డు కనయ, నారాయణ, పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మకి నివాళి

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలో సారపాక గ్రామం బస్ స్టాండ్ సెంటర్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బిసి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు , కనకాచారి, చిమలపటి కోటేశ్వరరావు , నిదానపల్లి బాలకృష్ణ, మేకల నరసింహారావు, కేసాగని శ్రీనివాస్ఎడ్ గౌడ్, జమ్మి సాయిరాం, పిట్ల సతీష్, తిరుపతమ్మ, శ్రీను, సత్యనారాయణ, మోహన్, లక్ష్మణ్, ఘంటసాల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు వరద బాధితులకు మంత్రి ఆసరా

మొదటి పేజీ తరువాయి) :

ఉంది. నా కోడలు చిన్నది అయినప్పటికీ పేదల పట్ల పెద్ద మనసు చాటుకుందన్నారు. మున్నేరు వరద ముంపు కుటుంబాలు 1,718 గృహాలకు ఒక్కో కుటుంబానికి రూ.8,463 వేలు అందరికీ సమానంగా పంపిణి చేస్తున్నామన్నారు. మునుపెన్నడూ చూడని వరదలు మనం చూశాం.. రాత్రికి రాత్రి వరద తీవ్రత ప్రమాద స్థాయికి చేరుకుంది.. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఒక్క ప్రాణ నష్టం జరగలేదు.. వరద ముంపు లో చిక్కుకున్న వారికి పడవల ద్వారా కాపాడాలని కష్టపడినా ఫలితం లేకపోవడంతో ముఖ్యమంత్రి కేసీఅర్ దృష్టికి తీసుకెళ్లి హుటాహుటిన ఎన్డిఆర్ఎఫ్ బృందాన్ని ఖమ్మంకు తీసుకొచ్చి నిర్విరామంగా కృషి చేసి అర్ధరాత్రి 3 గంటల వరకు శ్రమించి ప్రతి ఒక్కరినీ కాపాడాము. పునరావాస కేంద్రాలు, మంచి భోజనంతో పాటు అన్ని వసతులు కల్పించాం.. మరుసటి రోజు ముంపు ప్రాంతాల్లో రోడ్లు, మురుగు, చెత్త తొలగించి మున్సిపల్ శాఖ అధ్వర్యంలో అన్ని వసతులు కల్పించిన. ముంపు బాధిత కుటుంబాలకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రతి ఇంటికి నిత్యావసర వస్తువులు పంపిణి చేశాం..అనంతరం జరిగిన క్యాబినెట్ సమావేశంలో మున్నేరు సమస్యను ఆర్సిసి వాల నిర్మాణం ద్వారా పరిష్కారం ఉంటుందని చెప్పగా కేసీఆర్ స్పందించి రూ .690 కోట్లు మంజూరు చేశారు. మున్నేరు పరివాహక ప్రాంతంలోని ముంపు బాధితులకు ఇక ఇబ్బందులు రావు.. మున్నేరుకు ఇరువైపులా ఆర్సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం వేగంగా ప్రతిపాదనలు సిద్దం అవుతున్నాయన్నారు. అతి త్వరలో ఆయా పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభిస్తాం.. శాశ్వత పరిష్కారం కోసం రూ.777 కోట్లుతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.. దీనితో పాటు వర్షపు నీరు కు ప్రత్యేక పైప్ లైన్, మురుగు నీరు కోసం ప్రత్యేక లైన్ లు ఎర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచిగా అభివృద్ధి చేస్తాం. మున్నేరు పై మారో మూడు చెక్ డ్యాంలు నిర్మిస్తాం. రూ.30 కోట్లతో పద్మావతి నగర్ రంగనాయకుల గుట్ట, ప్రకాష్ నగర్ చెక్ డ్యాం వద్ద మొత్తం మూడు చెక్ డ్యాం లు నిర్మాణం చేపట్టడానికి కేసీఅర్ నిధులు మంజూరు చేశారు. మున్నేరు పై బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి పక్కనే మారో నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.180 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తాం.. ఖమ్మం ప్రజలను ఎప్పుడూ వదలలేదు.. మనకు ఇంత చేసిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలి. కేవలం దండాలు పెట్టీ వచ్చే వారిని తరిమికొట్టాలి. మొన్నటి వరకు బిక్కు బిక్కుమంటూ నివాసం ఉన్న మున్నేరు పరివాహక ప్రాంతం ప్రజలు రానున్న రోజుల్లో మున్నేరు ను చూసి గర్వపడేలా చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలిచిన తరువాత కేసీఅర్ని కలిసి మున్నేరు సుందరీకరణ ప్రణాళికను వివరించి సుందరంగా తీర్చిదిద్దుతా. అనంతరం బాధిత కుటుంబాలకు ఆయా చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కలెక్టర్ విపి గౌతమ్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఆర్డిఓ గణేష్, తహశీల్దార్ స్వామి, కార్పొరేటర్ లు కమర్తపు మురళి, మాటేటి లక్ష్మీనాగేశ్వరరావు, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ, ఆర్జెసి కృష్ణ, పగడాల నాగరాజు తదితరులు ఉన్నారు.

మనం
మహబూబాబాద్

# మట్టి గణపతులను పూజించాలి

## – ఆర్ బీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు కిషోర్ రెడ్డి



**తొర్రూరు: సెప్టెంబర్ 10( మనం న్యూస్):** పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్ర హాలను పూజించాలని రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు రామసహాయం కిషోర్ రెడ్డి ప్రజలకు పిలుపుని చ్చారు.మట్టి విగ్రహాల రూపకర్త మల్యాల ప్రజాపతి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతుల సముదాయాన్ని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఆర్ బీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు రామసహాయం కిషోర్ రెడ్డి ప్రారంభించారు.వివిధ ఆకృతుల్లో తయారుచేసిన మట్టి వినాయక విగ్రహాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ. వినాయకున్ని మట్టితో తయారు చేసి పూజించడం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, అందరి ఆకాంక్షలు నెరవేరుతాయని తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ సంరక్షణ జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రమాదకర, విషపూరిత రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసే వినాయక విగ్రహాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. రంగుల వినాయక విగ్రహాల తయారీలో ఉపయోగించే జిప్సం, గంధకం, పీఓపీ మెగ్నీషియం, సీసం లాంటి రంగులతో పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు.మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసే వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి ఉపసర్పంచ్ నలుగురి రామలింగం, స్థానికులు ప్రజాపతి ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్ముతున్న వ్యక్తి పై కేసునమోదు..

**దంతాలపల్లి, సెప్టెంబర్10 (మనం న్యూస్):** మండలం లోని రామవరం గ్రామానికి చెందిన పాండవుల సోమయ్య ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్ముతున్నడనే సమాచారంతో అతని దగ్గర గల 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని అతని మీద కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలియజేశారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అక్రమ దందాలు గుడుంబా లాంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలీయా చేయడం జరిగింది



# –హ్యాపీ లైఫ్స్ ఫౌండషన్ అద్వర్యం లో తల్లితండ్రులను కోల్పోయిన బాలుడికి సహాయం

**దంతాలపల్లి, సెప్టెంబర్10 (మనం న్యూస్):** మండలం లోని అగపేట గ్రామం కు చెందిన పూజరి అబినాష్ , తండ్రి నెహ్రూ,తల్లి పేరు లక్ష్మి ఆగపేట,తల్లితండ్రులు మరణించారు. అమ్మమ్మ దగ్గర పెరుగుతున్నడు. ఇతని అమ్మమ్మ కూడా వృద్ధురాలు ఆరోగ్య పరిస్తితి బాగులేదు. ఈ విషయం తెలుసుకున్న హ్యాపీ లైఫ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలుడు కి 25 కేజీల బియ్యం,నూనె, నిత్యావసర సరుకులు 2 నెలలకు సరిపడా పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ సభ్యుడు దువ్వ సతీష్ తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ వారు ఇటువంటి పరిస్తితి ఉన్న ఏ కుటుంబాన్ని అయినా మా ఫౌండేషన్ దృష్టికి తీసుకువస్తే మా వంతుగా సహాయం చేయడానికి మా హ్యాపీ లైఫ్స్ ఫౌండేషన్ ముందుకు వస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యాసిమ్ పాషా,మురళి కృష్ణ,చిర్ర హరీష్ మొదలగు వారు పాల్గొన్నారు.



# రామరావుకు టిపీసీసీ ఉత్తమ పురస్కారం

**గార్ల సెప్టెంబర్ 10(మనం న్యూస్):** గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావును టీపీసీసీ ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించి. శనివారం హైదరాబాదు లోని బాగ్ లింగంపల్లి లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరిగిన బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ట్రైనింగ్ లో దనియాకుల రామారావు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేక పోయినా గత రెండు సంవత్సరాలుగా పార్టీ బలోపేతంలో, ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ మండలం లో సర్పంచ్ లను, ఎంపీటీసీ లను వార్డు సభ్యులను గెలిపించి పార్టీకి కార్యకర్తలకు అండగా నిలిచారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ శాఖలను ఏర్పాటు చేసి బూత్ ఎన్ రోలర్స్ ని నియమించి పార్టీని పటిష్టపరిచేందుకు కృషి చేస్తున్నందుకుగాను ఆయన సేవలను గుర్తించిన టీపీసీసీ ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించింది. ఈ పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రా రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

# పెద్దమ్మ తల్లి పాండవుల దేవాలయానికి రాయల విరాళం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 10(మనం న్యూస్):** నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల కేంద్రంలో కట్టలమ్మ చెరువు కట్ట వద్ద నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి పాండవుల దేవాలయానికి టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆదివారం 25 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బోదులబండ సొసైటీ వైస్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదల్ కన్వీనర్ బచ్చలకూరి నాయగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపాతుల అంజనీ, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి నాగరాజు, మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు.





# ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్మించాలి

**భద్రాచలం,సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** ఎట్టి చాకిరి బానిసత్వం విముక్తి కోసం దొరలతో వీరోచిత పోరాటాన్ని చేసి తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర వహించిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సభను సిపిఐఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, ఎర్రం శెట్టి వెంకట రామారావు ,మురళీకృష్ణ పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో కెసిఆర్ కు బుద్ధి చెప్పాలి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 10(మనం న్యూస్) : వీర తెలంగాణ రైతాగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్పాలని బీసీ జేఏసీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం నేలకొండపల్లిలోని పెట్రోల్ బంక్ సెంటర్లో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఐలమ్మ వర్ధంతిని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా నిర్వహించకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, బీసీ జేఏసీ పాలేరు నియోజకవర్గ నాయకులు దేవరశెట్టి రాము, అన్నవరపు రాములు, మండల అధ్యక్ష కార్యదర్శులు తోగాటి నాగచారి, పిట్టల సూరిబాబు, పాల్గొన్నారు.

# ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**అశ్వాపురం సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** మొండికుంట గ్రామపంచాయతీలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు చెన్నూరు రమేష్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెడవరపు సుధీర్ కార్యదర్శి ప్రవీణ్, చిటికెన రమేశ్ తూము కళాధర్ దారపు శీను. నూతలపాటి వెంకటేష్. పసుల లింగయ్య గాడుదుల లింగమల్లు రాసమల్ల ఎల్లయ్య, ధనమ్మ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.



# పాలకుర్తి ప్రజలు ఎటువైపు?

..ఝాన్సీని గెలిపిస్తారా?
..మళ్లీ గులాబీకే పట్టం కడతారా...??

**పెద్దవంగర, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) :** ఎన్నికలు అనగానే కొన్ని నియోజకవర్గాలపై అందరికీ ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. ఆ నియోజకవర్గంలో ఎవరు పోటీ చేస్తారు, ఎవరు గెలుస్తారు అని ఆసక్తితో ఎదురుచూస్తూ ఉంటారు. అటువంటి నియోజకవర్గాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పాలకుర్తి నియోజకవర్గం ఒకటి.ఈ నియోజకవర్గం నుంచి సీనియర్ నాయకులందరూ పోటీ చేసి, విజయం సాధించారు. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గం 1998లో ఏర్పాడిన మొదటిసారి టిడిపి తరపున నెమరుగొమ్ముల సుధాకర్ రావు, 2004లో టీఆరెఎస్ తరపున దుగ్యల శ్రీనివాస్ రావు గెలిచినా కాంగ్రెస్ లో చేరారు. 2009, 2014లో టిడిపి నుండి, 2018లో టీఆరెఎస్ నుండి ఎర్రబెల్లి దయాకర్ రావు మూడుసార్లు గెలిచి మంత్రిగా కొనసాగుతున్నారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ అభివృద్ధి కార్యక్ర మాలలో చురుకుగా ముందుకు పనిచేస్తూ దూసుకుపోతున్నారు. కాకపోతే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై ప్రజలలో స్థానిక నాయకులలో తీవ్ర వ్యతిరేకత ఉందనే ప్రచారం జోరుగా సాగుతున్నది. దాంతోపాటు సొంత గూటిలోనే అసంతృప్తి సెగలు ఎక్కువై పార్టీ మారె ఆలోచనలో ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి

**ప్రవీణ్ రావు మద్దతు ఎవరికీ..?**

పాలకుర్తి నియోజకవర్గంలో 2004 నుండి నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు మద్దతు ఇచ్చినవారే గెలుపొందారనే టాక్ ప్రచారంలో ఉంది. 2004లో దుగ్యాల శ్రీనివాస్ రావుకి, 2009, 2014, 2018 లో ఎర్రబెల్లి దయాకర్ రావుకి మద్దతు ఇచ్చి వారి గెలుపుకు సహాయ పడ్డారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఝాన్సీ రెడ్డి బరిలో నిలబడబోతున్నారు, మంచి పేరు, సేవ గుణంతోపాటు ఆమె చేసిన సేవ కార్యక్రమాలు అందర్నీ ఆకర్శింస్తున్నాయి. దీంతో క్యాడర్, అసంతృప్తులు మొత్తం ఝాన్సీకి సపోర్ట్ గా కాంగ్రెస్ ను ఈసారి గెలిపించాలని నిర్ణయం తీసుకున్నట్లు



గుసగుసలు వినిపిస్తున్నాయి. నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు వర్గం, అభిమానులు కాంగ్రెస్ కే మొగ్గుచూపుతున్నట్లు విశ్వనీయ సమాచారం. మరి ప్రవీణ్ రావు ఎవరికీ మద్దతు ఇస్తారో మరికొద్ది రోజుల్లో తేలనుంది.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

**భూ పోరాటం కొనసాగాలి**
**వర్ధంతి సభలో సాధుల శ్రీనివాస్**

**మహబూబాబాద్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని భూ పోరాట కేంద్రంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య ,ఆకుల రాజు, హాజరు కాగా బానోతు వెంకన్న అధ్యక్షత వహించగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత ఐలమ్మ అని పేర్కొన్నాను. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎరజెండాను వీడలేదన్నారు. అయిలమ్మ భూపోరాటంతో మొదల కొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరుల య్యారన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగిందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



సమ్మెట రాజమౌళి పట్టణ కమిటీ సభ్యులు యమగని వెంకన్న ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నక్క సైదులు టౌన్ నాయకులు కొమ్ము శ్రీను నూనె శ్రీను మచ్చ వెంకన్నభూ పోరాట కేంద్రం టీం లీడర్లు సభ్యులు గుడిసేవాసులు ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లతో గ్రామాలకు మహర్దశ



**కురవి, సెప్టెంబర్ 10(మనం న్యూస్):**

కేసీఆర్ ప్రభుత్వంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్.రెడ్యానాయక్ సహాకారం తో సీసీ రోడ్ల కల నెరవేరుతుందని బారాస జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి , సర్పంచ్ బజ్జురి జ్యోత్స్న వెంకట్ రెడ్డి అన్నారు. కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో సీఎం నిధుల ఎస్ డి ఎఫ్ నుండి 10 లక్షల రాజపాయలతో మంజూరీ అయిన సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ లింగన్న,పార్టీ అధ్యక్షులు వీరమల్లు,మండల నాయకులు వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న,వార్డుమెంబెర్ నూకల నాగన్న,ముఖ్య నాయకులు సోమప్ప,ఉపేందర్,మధుసూదన్,పిచ్చయ్య,శ్రీనివాస్,రావ ఖలు తదితరులు పాల్గొన్నారు..

## స్త్రీ శక్తికి నిలువెత్తు నిదర్శనం వీరనారి చాకలి ఐలమ్మ

**... రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లూరి రామలింగం**

**తొర్రూరు, సెప్టెంబర్ 10(మనం న్యూస్):** తెలంగాణ సాయిధ పోరాట యోధురాలు స్త్రీ శక్తికి నిలువెత్తు నిదర్శనం వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ అని, ప్రతి ఒక్కరూ ఆమె స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లూరి రామలింగం, జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య లు పిలుపునిచ్చారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సభ ను తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభకు విశిష్ట అతిథిగా జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు, భరసా రాష్ట్ర నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన ఐలమ్మ వర్ధంతి సభలో చేతివృత్తి దారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్, నల్లూరి రామలింగం, పున్నం సారయ్యలు మాట్లాడుతూ ఒకప్పటి చెన్నూరు నియోజకవర్గం ప్రస్తుత పాలకుర్తి నియోజకవర్గం లోని కిష్టాపురం గ్రామంలో పుట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ రైతాంగ



సాయుధ పోరాటంలో విరోచిత పోరాటం చేసిన యోదురాలు చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. రజక వృత్తిదారులంతా ఐక్యంగా ఉండి ఐలమ్మ పోరాటస్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవడానికి ఉద్యమించాలన్నారు. రాష్ట్ర రాజధాని ట్యాంక్బండ్ పై, తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలలో వీరనారి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లపల్లి వెంకటేష్, తొర్రూరు మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య, కార్యదర్శి పొడగంటి శేఖర్, సహాయ కార్యదర్శి చింతల మధు, సంఘం నాయకులు లోకుంట్ల రాములు, సంతోష్, రామకృష్ణ, రాజు, కార్తీక్, చింతల వెంకన్న, సైదులు, ఉప్పలయ్య, బిక్షం, మురళి, అంజయ్య, కృష్ణ, నరేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించాలి

**– ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు**



**తొర్రూరు, సెప్టెంబర్10 (మనం న్యూస్):** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రుల నిర్వాహకులు కృషి చేయాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు అన్నారు. డివిజన్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రిత హాస్పిటల్ ను హాస్పిటల్ వైద్యులు డా.ఎన్ వెంకన్న నాయక్, డాక్టర్ సుప్రితల సమక్షంలో ఉషా దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులు అందుబాటులోకి రావడం, నాణ్యమైన వైద్యం ప్రజలకు అందడం గర్వకారణమని తెలిపారు. గతంలో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్, హనుమకొండ, వరంగల్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని.. ఇప్పుడు తొర్రూరు వంటి ప్రాంతాల్లో సైతం నాణ్యమైన వైద్యం అందుతుందని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఆసుపత్రులు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గాన్ని మెడికల్ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజలు ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆయుష్షును పెంచుకోవాలన్నారు. ఈ ప్రాంతానికి చెందిన వైద్యులు సుప్రిత హాస్పిటల్ పేరిట తొర్రూరులో ఆసుపత్రి ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఏఎంసీ చైర్ పర్సన్ పసుమర్తి శాంత, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డా. నాగవాణి, కౌన్సిలర్ గుగులోతు శంకర్, నాయకులు టీకూ నాయక్, భీకూ నాయక్, జాటోతు రమేష్, స్వామి నాయక్, స్థానికులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా బీజేపీ కే యువత మద్దతు

**బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్**



**తొర్రూరు, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** దేశవ్యాప్తంగా బీజేపి పార్టీకి, భారత ప్రధాని నరేంద్ర మోది కి యువత మద్దతు అధికంగా ఉందని అనేక సర్వేల్లో ఇది స్పష్టమైందని బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బచ్చు సురేష్ అధ్యక్షత జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ యువజన విభాగము భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తొర్రూరు రూరల్ మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యువ మోర్చా అధ్యక్షులుగా కొండ రాజు (వెంకటాపురం) ప్రధాన కార్యదర్శులు గాబేతమళ్ళ దీపక్ (పోలేపల్లి), కొమ్ము రేవంత్ (వెళికట్ట) ఉపాధ్యక్షులు బండారి సాయి (మాటేడ్) కొమ్ము రాజు (వెలికట్ట) లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెవైఎం మండల అధ్యక్షుడు కొండ రాజు మాట్లాడుతూ యువతను సమీకరిస్తూ పార్టీ బలోపేతానికి పనిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాం చందర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, మండల అధ్యక్షుడు బచ్చు సురేష్ బీజేపీ కార్యదర్శి రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రవణ్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ ప్రసాద్, పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.